RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ - సంపుటి :11 - సంచిక 341 - పేజీలు : 6- వెల : రూ : 3- బుధవారం 1 , మే 2024

## హై లైట్స్

ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్..

### తొమ్మిది మంది మావోలు హతం



నారాయణపూర్ -వాస్తవ తెలంగాణ : ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో తొమ్మిది మంది మావోయిస్టులు హతమైనట్లు అధికారులు తెలిపారు. మృతుల్లో మహిళా దళ సభ్యులు ఉన్నారని పేర్కొన్నారు. సంఘటనా స్థలం నుంచి ఒక ఏకే 47తో సహా భారీ మొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. మావోయిస్టులు, జిల్లా రిజర్వ్ గార్డ్ , స్పెషల్ టాస్క్ ఫోర్స్ సంయుక్త భద్రతా బృందానికి మధ్య మంగళవారం ఉదయం 6 గంటల ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరిగినట్లుగా అధికారులు తెలిపారు.నారాయణపూర్, కాంకేర్ సరిహద్దు ప్రాంతంలోని అబుజ్‌మర్‌లో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారం మేరకు భద్రతా బలగాలు సోమవారం ఆపరేషన్ కోసం బయలుదేరాయి. టెక్‌మెటా, కాకూర్ గ్రామాల మధ్య అటవీ ప్రాంతంలో బలగాలు, మావోయిస్టులకు మధ్య కాల్పులు చోటు చేసుకున్నాయి. మహిళా మావోయిస్టులతో సహా మొత్తం తొమ్మిది మంది మావోల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని.. వాటి గుర్తింపు పనులు కొనసాగుతున్నాయని ఓ అధికారి తెలిపారు. మావోయిస్టుల శిబిరం నుంచి భారీ మొత్తంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రి, ఓ ఏకే 47తో సహా నిత్యావసర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు అధికారి తెలిపారు.ఇదిలా ఉండగా.. ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు భారీగా ఎదురుదెబ్బ తగులుతున్నాయి. ఈ నెల ప్రారంభంలో కాంకేర్ జిల్లాలో 29 మంది మావోయిస్టులు హతమైన విషయం తెలిసిందే. మృతుల్లో సీనియర్ నేత శంకర్‌రావు సైతం ఉన్నారు. 16న బినాగుండ, కొరోనార్ గ్రామాల మధ్య హపటోలా అటవీ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. ఛత్తీస్‌గఢ్ చరిత్రలో మావోయిస్టులు ఒకేసారి ఇంతమంది ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు కోల్పోవడం ఇదే తొలిసారి.

## టీ20 వరల్డ్ కప్‌కు ఇండియా జట్టు ఎంపిక



డిల్లీ - వాస్తవ తెలంగాణ :ఐసీసీ టీ20 వరల్డ్ కప్ కోసం బీసీసీఐ జట్టును ప్రకటించింది. 19 మందితో కూడిన ఈ జట్టుకు రోహిత్ శర్మ సారథ్యం వహించనున్నారు. టీ20 వరల్డ్ కప్‌కు ఇండియా జట్టు ఇదేమరో నెలరోజుల్లో వెస్టిండీస్/అమెరికా వేదికగా జరుగనున్న ఐసీసీ టీ20 వరల్డ్ కప్ కోసం బీసీసీఐ జట్టును ప్రకటించింది. 19 మందితో కూడిన ఈ జట్టుకు రోహిత్ శర్మ కెప్టెన్ కాగా, హార్దిక్ పాండ్యను వైస్ కెప్టెన్‌గా నియమించారు.వికెట్ కీపర్లుగా వాళ్లే..అందరూ ఊహించనట్టుగానే వికెట్ కీపర్లుగా రిషభ్ పంత్, సంజూ శాంసన్‌లు ప్రపంచకప్ స్క్వాడ్‌కు ఎంపికయ్యారు. ఇక పదిహేడో సీజన్‌లో రఫ్ఫాడిస్తున్న శివం దూబే .. 200 వికెట్లతో చరిత్ర సృష్టించిన యజ్వేంద్ర చాహల్‌లకు సెలెక్టర్లు వరల్డ్ కప్ వీసా ఇచ్చేశారు. శుభ్‌మన్ గిల్, రింకూ సింగ్, ఖలీల్ అహ్మద్, అర్షద్ ఖాన్‌లు రిజర్వ్ ప్లేయర్లుగా ఎంపికయ్యారు.

భారత స్క్వాడ్ : ఇదే రోహిత్ శర్మ(కెప్టెన్), యశస్వీ జైస్వాల్,

**అందరు బాగుండాలి అందులో మనం ఉండాలి**



తెలంగాణ పదో తరగతి

## ఫలితాలు విడుదల..

## బాలికలదే పైచేయి



హైదరాబాద్ వాస్తవ తెలంగాణ : తెలంగాణ పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. మంగళవారం ఉదయం 11 గంటలకు బషీర్‌బాగ్‌లోని ఎస్సీఈఆర్టీ కార్యాలయంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం పది ఫలితాలను విడుదల చేశారు. టెన్త్ ఫలితాల్లో 91.31 ఉత్తీర్ణత శాతం నమోదైంది. బాలికలు 93.23 శాతం ఉత్తీర్ణత, బాలురు 89.42 శాతం ఉత్తీర్ణత సాధించారు. 3,927 స్కూల్స్‌లో 100 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ఆరు స్కూల్స్‌లో జీరో ఉత్తీర్ణత శాతం నమోదైంది. గతేడాది 89.60 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ఈ ఏడాది 91.31 శాతానికి పెరిగింది. మొత్తం 5,05,813 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 4,91,862 మంది విద్యార్థులు పాస్ అయ్యారు. ఈ ఏడాది టెన్త్ వార్షిక పరీక్షలను మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు నిర్వహించారు. వీటికి 5,08, 385 విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 2,57,952 మంది బాలురు, 2,50,433 మంది బాలికలు ఉన్నారు. పది పలితాల కోసం నమస్తే తెలంగాణ, తెలంగాణటుడే వెబ్‌సైట్లల్లోనూ అందుబాటులో ఉంటాయి. విద్యార్థులు https://www.ntnews.com, https:// telanganatoday.com వెబ్‌సైట్లను సంప్రదించవచ్చు.

## సీఎం జగన్ సుడిగాలి పర్యటన..



అమరావతి -వాస్తవ తెలంగాణ : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ల పర్వం ముగియడంతో అన్ని పార్టీలు ప్రచారంలో దూకుడు పెంచాయి. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సుడిగాలి పర్యటన కొనసాగిస్తూ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. రోజుకు మూడు పార్లమెంట్ నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నారు. విపక్షాలపై విమర్శలు గుప్పిస్తూ మళ్లీ అధికారం ఇస్తే, వచ్చే ఐదేళ్లలో ఏం చేస్తామో చెబుతూ ముందుకు సాగుతున్నారు. ఇవాళ మరో మూడు నియోజకవర్గాల్లో పర్యటిస్తారు జగన్ .ఏపీ సీఎం జగన్ ఇవాళ మూడు పార్లమెంట్ నియోజకవర్గాల్లో పర్యటిస్తారు. ఉదయం 10 గంటలకు ఒంగోలు పార్లమెంట్ పరుధిలోని కొండపి నియోజకవర్గంలో పర్యటిస్తారు. టంగుటూరులో జరిగే ప్రచార సభలో పాల్గొంటారు సీఎం. ఇప్పటికే కూటమి నేతలపై విరుచుకుపడుతూ వైసీపీ పాలనలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తున్నారు ముఖ్యమంత్రి. టంగుటూరులోనూ విపక్షాలపై మాటల దాడికి దిగే అవకాశం ఉంది. ఇప్పటికే కూటమి పేరుతో చంద్రబాబు 2014లో ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ, ఆ మోసాలను ప్రజలు మరిచిపోవద్దని చెబుతున్నారు జగన్.ఒంగోలు నుంచి ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డితో పాటు కొండపి నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదిమూలపు సురేష్‌ని గెలిపించాలని ఓటర్లను కోరనున్నారు జగన్. టంగుటూరులో పర్యటన తర్వాత మధ్యాహ్నం 12.30కి కడప పార్లమెంట్ పరిధిలోని మైదుకూరు నియోజకవర్గంలో పర్యటిస్తారు సీఎం జగన్. మైదుకూరు 4 రోడ్ల జంక్షన్‌లో జరిగే సభలో పాల్గొంటారు ముఖ్యమంత్రి. కడప నుంచి ఎంపీ అభ్యర్థిగా అవినాష్‌రెడ్డి, మైదుకూరు అసెంబ్లీ స్థానం నుంచి రఘురామిరెడ్డి పోటీ చేస్తున్నారు.

ఖమ్మం కాంగ్రెస్ కార్యకర్తల

## సమావేశంలో రగడ



ఖమ్మం -వాస్తవ తెలంగాణ : లోక్ సభ ఎన్నికల వేళ కాంగ్రెస్‌లో వర్గ విభేదాలు భగ్గుమన్నాయి. ముగ్గురు మంత్రుల సాక్షిగా ఖమ్మం కాంగ్రెస్ శ్రేణులు బాహాబాహీకి దిగారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఖమ్మం పార్లమెంట్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ రేణుకా చౌదరి హాజరయ్యారు. ఈ క్రమంలో ఎంపీ రేణుకా చౌదరి వ్యాఖ్యలు ఈ గొడవకు కారణమైంది. దీంతో ముగ్గురు మంత్రుల సమక్షంలోనే రగడ కొనసాగింది. కొందరు పని తక్కువ చేస్తూ..ఎక్కువ ప్రచారం చేసుకుంటున్నారని, ఈ సమావేశానికి కొందరు మండల అధ్యక్షులు కూడా రాలేదని రేణుకా చౌదరి అన్నారు. అయితే రేణుకాచౌదరి ప్రసంగాన్ని అడ్డుకున్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వర్గీయులు.. దీంతో ఇరు వర్గాలు గొడవకు దిగాయి.

కాంగ్రెస్ హయాంలో దేశం ఎంతగా

## నష్టపోయింది -మోదీ



హైదరాబాద్ - వాస్తవ తెలంగాణ : లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ విమర్శల దాడి తీవ్రతరం చేశారు. మహారాష్ట్రలోని లాతూర్‌లో మంగళవారం జరిగిన భారీ ర్యాలీని ఉద్దేశించి మోదీ మాట్లాడుతూ వాయిదాల పద్ధతిలో ప్రధానులను అందించేవారు భారీ లక్ష్యాలను సాధించగలరా అని ప్రశ్నించారు. ఏటా ఓ ప్రధానిని వంతులవారీగా ఎన్నుకోవాలని విపక్ష ఇండియా కూటమి నిర్ణయించిందని అన్నారు.భారత్‌ను ముక్కలుగా చూడాలనుకునే వారు ప్రధాని పదవిని కూడా పంచుకోవాలని ప్రయత్నిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఐదేండ్లలో ఐదుగురు ప్రధానులను మార్చాలనే వారి ఆలోచనకు అర్థం దేశాన్ని వంతులవారీగా లూటీ చేసేందుకేనని ప్రధాని మోదీ దుయ్యబట్టారు. ఇక 2014కు ముందు ప్రతిరోజూ బాంబు పేలుడు ఘటనల గురించి వార్తాపత్రికల్లో హెడ్‌లైన్స్ వచ్చేవని ఇప్పుడు అలాంటి వార్తలకు చోటు లేకపోవడంతో పాటు భారత్ తన సరిహద్దులను కూడా దీటుగా కాపాడుకుంటోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో దేశం ఎంతగా నష్టపోయిందనే విషయాలను మోదీ వివరించారు. కాంగ్రెస్ హయాంలో రోజూ గుర్తుతెలియని వస్తువులపై హెచ్చరిస్తుండేవారని, కీలక ప్రదేశాల్లో రోజూ 24 గంటల పాటు ఇలాంటి హెచ్చరికలు ఉండేవని గుర్తుచేశారు. మోదీ ప్రధాని కాగానే ఈ తరహా వస్తువులు ఏమై పోయాయని ప్రశ్నించారు.

## ఏపీలో కూటమి మేనిఫెస్టో విడుదల



అమరావతి - వాస్తవ తెలంగాణ : ఏపీలో జరుగనున్న లోక్‌సభ, శాసనసభ ఎన్నికల సందర్భంగా మంగళవారం కూటమి నాయకులు మేనిఫెస్టో ను విడుదల చేశారు. విజయవాడలోని ఉండవల్లిలో టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు (, జనసేన అధినేత పవన్ కల్యాణ్ , బీజేపీ తరుఫున సిద్ధార్థ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా చంద్రబాబు,పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. కూటమి మేనిఫెస్టోకు కేంద్ర సహకారం మెండుగా ఉంటుందని ధీమాను వ్యక్తం చేశారు. ముందుగా సూపర్ సిక్స్ తో విడుదల చేసిన మేనిఫెస్టోకు అదనంగా మూడు పార్టీల నాయకుల అభిప్రాయాలను తీసుకుని మరికొన్నింటిని జత పరిచామని వెల్లడించారు. ముఖ్యంగా యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరకక నిర్వీర్యం అవుతున్నారని , ప్రజల జీవితాల్లో వెలుగులు రావని , రాష్ట్రాన్ని కాపాడుకోవాలని అందరం కలిశామని తెలిపారు.

### మెగా డీఎస్సీ పై మొదటి సంతకం

మెగా డీఎస్సీ పై మొదటి సంతకం, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ , పరిశ్రమల స్థాపనకు వీలుగా పాలసీలు తీసుకొస్తామని అన్నారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలు, రూ. 3వేల నిరుద్యోగ భృతి, స్కూల్‌కు వెళ్లే ప్రతి విద్యార్థికి రూ.15 వేలు , మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం , దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలండర్లు ఉచితంగా అందజేస్తామని హామీ ఇచ్చారు. షణ్ముక వ్యూహంలో భాగంగా ఇంటింటికి నీరు, మొట్టమొదటిసారిగా రాష్ట్ర వ్యాప్తంగా స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు, అంకుర సంస్థలకు రూ. 10 లక్షలు సబ్సిడీ, బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకొస్తామని ప్రకటించారు.అమరావతి రాజధానిని పూర్తిచేస్తామని ప్రకటించారు. 50 సంవత్సరాలు దాటిన బీసీలకు నెలకు రూ. 4 వేలు, జనాభా దామషా ప్రకారం అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. బీసీల కోసం ప్రతి యేట రూ. 10 వేల కోట్లు ఖర్చు చేస్తామని అన్నారు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు కూటమి ముందుకు వచ్చిందని పవన్ కల్యాణ్ ఆరోపించారు. వైసీపీ పాలన లక్షలాది ఎకరాల ప్రజల ఆస్తులు కబ్జా చేశారని, స్థానిక సంస్థలకు కేంద్రం ఇచ్చిన రూ. 12 వేల కోట్లును వైసీపీ ప్రభుత్వం దారి మళ్లించిందని వెల్లడించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సరస్వతి



నర్సాపూంవాస్తవ తెలంగాణ //రైతులకు సకాలంలో డబ్బులు చెల్లించే విధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల సిబ్బంది ట్యాబ్ ఎంట్రీలు వేగవంతం చేయాలని అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సరస్వతి అన్నారు. మంగళవారం ఆమె నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి,మంతూర్, కాజీపేట గ్రామాలలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సరస్వతి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దాన్యం కొనుగోలు చేసి ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేస్తూ రైతులకు వేగంగా డబ్బులు వారి ఖాతాలో జమ అయ్యేవిధంగా సిబ్బంది తమ పనులను వేగవంతం చేయాలని సూచించారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల సిబ్బందికి తగు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం మార్గం గౌరీ శంకర్, సి సి ప్రవీణ, సిఏలు మహేశ్వరి, జ్యోతి, స్వప్న, గ్రామ సంఘాల కమిటీ మెంబర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అందరి గుండెల్లో ధైర్యాన్ని నింపిన చెరుకు రైతు గుర్తుతో మీ ముందుకు



**వస్తున్న- జహీరాబాద్, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గాల స్వతంత్ర అభ్యర్థి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్.**

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి జిల్లా, సదాశివపేట పట్టణ స్థానిక కార్యాలయంలో కార్యకర్తల సమక్షంలో పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని నిర్వహించిన సమావేశంలో జహీరాబాద్, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గాల నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో జహీరాబాద్, మెదక్ పార్లమెంట్ ల లోని 14 నియోజకవర్గాలలో ప్రజలకు ధైర్యాన్ని నింపిన, భరోసా చెప్పిన చెరుకు రైతు గుర్తు ఈరోజు మళ్లీ జహీరాబాద్ మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలకు ధైర్యాన్ని ఇవ్వడానికి , రైతులకు భరోసా ఇవ్వడానికి, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి, హక్కుల కోసం పోరాడుతున్న వ్యక్తులకు వారి కలలను సాకారం చేయడానికి జహీరాబాద్ ,మెదక్ పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థిగా చెరుకు రైతు గుర్తుతో బరిలో ఉన్న న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ పటిష్టమైన నిర్ణయాలతో జహీరాబాద్, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గాల ప్రజలకు సంపూర్ణ న్యాయం చేస్తానని తెలియజేశారు. ఈ యొక్క సమావేశంలో శ్రీ నూతన గౌడ సంఘం యూత్ ప్రెసిడెంట్ ఎర్ర విగ్నేశ్వర్ గౌడ్, ప్రముఖ నాయకుడు లక్ష్మణ్, బీసీ సంఘం నాయకులు గోపాల్ నేత, ప్రశాంత్,కోవూరి శ్రీనివాస్ గౌడ్, సయ్యద్ మజార్ మరియు యువ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాలు పాఠశాల విద్యార్థుల ప్రభాంజనం



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో మోనోప్లే హై స్కూల్ టౌన్ టాపర్ గా విద్యార్థులు గెలిచారు మంగళవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలు పాఠశాల చదువుతున్న విద్యార్థి ప్రిన్సిపాల్ అభినందించారు

# శ్రీ వికాస్ విద్యార్థుల ప్రభంజనం





సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంమండలంలోని శ్రీ వికాస్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న మొట్టమొదటి బ్యాచ్ పదవ తరగతి పరీక్ష ఫలితాలలో సత్తా చాటిన విద్యార్థులు అందులో విద్యార్థులంతా 100% ఉత్తీర్ణత సాధించగా బి ప్రణీత అనే విద్యార్థిని 9.7 మార్కులతో ప్రతన స్థానం సదాశివపేట మండలంలో మొదటిగా నిలిచింది మరో విద్యార్థి అయేషా అంజుమ్ 8.8 ద్వితీయ స్థానంలో నిలిచారు మిగతా విద్యార్థులు అందరూ కూడా మంచి ఫలితాలు సాధించారని పాఠశాల డైరెక్టర్ శ్రీ రవికుమార్ గారు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె .నవిత గారు విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేశారు

# రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్తోనే అభివృద్ధి.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :

మెదక్ పార్లమెంట్ అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమని డిసిసి అధ్యక్షురాలు నిర్మలారెడ్డి అన్నారు. అలాగే చూసినటువంటి రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ఉంటేనే అభివృద్ధి జరుగుతుందని ఆమె తెలిపారు కొండాపూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచార ర్యాలీలో మంగళవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను కోరారు కాంగ్రెస్ హయాంలోనే సంగారెడ్డి లో ఉన్నటువంటి కలెక్టరేట్ మరియు డిసిసిబి బ్యాంక్ ఇతర అభివృద్ధి చెందినటువంటి ఆఫీసులో సంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ సాయం లోని నిర్మించబడ్డాయని కోరారు అలాంటప్పుడు ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ఈ కార్యక్రమంలో అభ్యర్థి నీలం మధు పాల్గొన్నారు.

# సిపిఎం. మద్దతు కోరిన కాంగ్రెస్ నేతలు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :మెదక్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేస్తున్న నీలం మధు కు మద్దతు తెలపాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు సిపిఎం నాయకులను మంగళవారం సంగారెడ్డి లోని పార్టీ కార్యాలయంలో కలిసినారు. తమరు మాకు మద్దతు ఇవ్వాలని ఇండియా కూటమిలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థికి కృషి చేయాలని పార్టీ శ్రేణులకు సూచిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి జయరాజ్ తెలిపారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షురాలు నిర్మలారెడ్డి అభ్యర్థి నీలం మధు సిపిఎం నాయకులు పాల్గొన్నారు. ఏది ఏమైనా సిపిఎం మద్దతు కాంగ్రెస్ నేతలకే ఉంటుందని నీలం మధు కోరినట్లు తెలిపారు

# నరేంద్ర మోడీ బహిరంగ సభకు తరలి వెళ్లిన.బిజెపి నాయకులు





సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణం నుండి బిజెపి రాష్ట్ర నాయకుడు తోటి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ సభకు బయలుదేరడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు మోడీ సభకు జరిగింది 500 మంది కార్యకర్తలు అభిమానులు ఇటి కార్యక్రమంలో కౌన్సిలర్ నెంబర్ నరసింహ గౌడ్ శ్రీనివాస్ శ్రీకాంత్ రాజు శ్రీశైలం యాదవ్ పి సంగమేశ్వర్ ఓదేల మాణిక్ రావు పోల వెంకన్న మిర్యాల ఆంజనేయులు రవి కుమ్మరి శ్రీశైలం శివ మోర్చా బిజెపి మహిళా మోర్చా బిజెపి కార్యకర్తలు కిసాన్ మోర్చా బిజెపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మోడీ బహిరంగ సభ వెళ్లడం జరిగింది

# ఇంటింటా ప్రచారం చేస్తున్న బిజెపి నాయకులు



సదాశివపేటవాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:సంగారెడ్డి జిల్లాసదాశివపేట పట్టణంలో 191 బూత్లో ఇంటింటి బిజెపి నాయకులు మెదక్ అభ్యర్థి రఘునందన్ రావు గెలవాలని ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట చంద్రశేఖర్ మాట్లాడుతూ మెదక్ గడ్డపై బీజేపీ జెండా ఎగడం ఖాయం అని అన్నారు

# విద్యాశాఖ అధికారులకు కలెక్టర్ అభినందన.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి జిల్లాలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మంగళవారం ప్రత్యేకంగా అభినందించారు. ఆమె మాట్లాడుతూ 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ప్రత్యేకంగా కృషి చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి లింభాజీ జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి ఉపాధ్యాయులు మాధవరెడ్డి జిల్లా విద్యా అధికారులు పాల్గొన్నారు. రాను రాను ఉత్తీర్ణశాతం ఫలితాల శాతం ఎక్కువ సాధించాలని జిల్లా జిల్లా కలెక్టర్ విద్యాధికారులకు సూచించారు.

# బీజేపీ గూటికి మేడ్చల్ మాజీ జడ్పీటీసీ జేకే శైలజ హరినాథ్



మేడ్చల్ - వాస్తవ తెలంగాణ : గత కొన్ని నెలలుగా బీఆర్ఎస్ పార్టీకి ఎనలేని సేవలు చేసి గత ప్రభుత్వం ఆదేశించిన పనులను పూర్తిచేసి బీఆర్ఎస్ పార్టీకి కృషి చేశారు. అయినా ఆమెకు ఆ పార్టీలో సముచిత స్థానం కల్పించి ఎలాంటి గుర్తింపు ఇవ్వకపోవడంతో టిఆర్ఎస్ కు రాజీనామా చేసి బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. బీజేపీ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు విక్రం రెడ్డి, నందా రెడ్డి, మోహన్ రెడ్డి, మల్లిఖార్జున్ ముదిరాజ్ సమక్షంలో సోమవారం రాత్రి బిజెపి కండువా కప్పుకుని పార్టీలో చేరారు. ఇక నుంచి పార్టీ అభివృద్ధి కోసం మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ గారి గెలుపు కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా మేడ్చల్ మండల మాజీ జడ్పీటీసీ జేకే శైలజహరినాథ్ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ బిజెపి రెండు పార్టీలు ఒకటి ఎమ్మెల్యే చింత ప్రభాకర్



వాస్తవ తెలంగాణ

కాంగ్రెస్ బిజెపి రెండు పార్టీలు ఒకటేనని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆరోపించారు. మెదక్ పార్లమెంటు టిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా కొండాపూర్ మండలం అనంతసాగర్ గ్రామంలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల ముందు అలవి గాని హామీలు అమలు గాని హామీలు ఇచ్చి అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వము విఫలమైందని తెలిపారు. మొదటి సంతకం డిసెంబర్ 9నని రైతుబంధు చేస్తామని చెప్పి మోసపూరితా గద్దెకి ఎక్కిన కాంగ్రెస్ ఇప్పుడు అన్ని గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ఎంపీ ఎలక్షన్లలో రైతులు కాంగ్రెస్కు తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు.

# సదాశివపేట మండలంలో 96% పదవ తరగతి ఉత్తీర్ణత,






## 10 జిపిఎ ముగ్గురు బాలికలు 9 పాఠశాలలో 100% ఉత్తీర్ణత డి.అంజయ్య మండల విద్యాధికారి

సదాశివపేట, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:సంగారెడ్డి జిల్లా సదాశివపేట్ మండల%శీ%: మంగళవారం రోజు 10వ తరగతి ఫలితాలు ప్రకటించారు సదాశివపేట మండలంలో 96% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 732 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యారు అందులో 702 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 30 మంది విద్యార్థులు ఫెయిలయ్యారు తొమ్మిది పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోనాపూర్, ఆత్మకూర్, పెద్దాపూర్, వెల్టూర్, వెంకటాపూర్, కొల్కుర్, ఆరూర్, కేజీబీవీ సదాశివపేట, బీసీ గురుకుల సదాశివపేట. పాఠశాలలు ఉన్నాయి ముగ్గురు బాలికలకు 10 జీపీఏ సాధించడం జరిగింది మేఘన, మహేశ్వరి, సాహితి. వీరు బీసీ గురుకుల పాఠశాల సదాశివపేట. మంచి ఫలితాల కోసం కృషిచేసిన ఉపాధ్యాయులకు,ప్రధానోపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మండల విద్యాధికారి డి అంజయ్య అభినందనలు తెలిపారు.

# కెసిఆర్ రోడ్డు షోని విజయవంతం చేయండి:ఎమ్మెల్యే జిఎంఆర్




గుమ్మడిదలవాస్తవ తెలంగాణ న్యూస్:మే 8వ తేదీన పటాన్చెరులో నిర్వహించ తలపెట్టిన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రోడ్డు షోని విజయవంతం చేయాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గుమ్మడిదల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య ప్రజా ప్రతినిధులు, నాయకుల సమావేశంలో పాల్గొన్న పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి . మే 8వ తేదీ సాయంత్రం పటాన్చెరులో నిర్వహించ తలపెట్టిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్ షో కార్యక్రమంపై నాయకులతో చర్చించారు. మండల పరిధిలోని ప్రతి గ్రామం నుండి కార్యకర్తలు, నాయకులు రోడ్ షో కి హాజరయ్యేలా చూడాలని కోరారు. రాబోయే 11 రోజుల పాటు ప్రతిరోజు ఇంటింటి ప్రచారం చేపట్టి, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి విజయానికి కృషి చేయాలని కోరారు. హాజరైన ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు..

# మే 2 నుండి వెంకట్రామిరెడ్డి కి మద్దతుగా బిఆర్ఎస్ మహిళా విభాగం ప్రచారం షురూ





పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: బిఆర్ఎస్ పార్టీ మెదక్ లోక్ సభ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా ఈ నెల 2వ తేది నుండి 11వ తేది వరకు పార్టీ మహిళా ప్రజాప్రతినిధులు, మహిళా విభాగం ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఇంటింటి ప్రచారం నిర్వహించబోతున్నట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే జిఎంఆర్ నివాసంలో ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి సతీమణి ప్రణీత రెడ్డి తో కలిసి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి షెడ్యూల్ విడుదల చేశారు. మే 2వ తేదీ పటాన్చెరు డివిజన్, మే 3వ తేదీ రామచంద్రపురం డివిజన్, మే 4వ తేది భారతి నగర్ డివిజన్, మే 5వ తేది తెల్లాపూర్ మున్సిపాలిటీ, మే 6వ తేది అమీన్పూర్ మున్సిపాలిటీ, మే 7వ తేది బొల్లారం మున్సిపాలిటీ, మే 8వ తేది గుమ్మడిదల మండలం, మే 9వ తేది జిన్నారం మండలం, మే 10వ తేది పటాన్చెరు మండలం, మే 11వ తేది అమీన్పూర్ మండల పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, పటాన్చెరు ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, బొల్లారం మున్సిపల్ చైర్ పర్సన్ రోజా బాల్రెడ్డి, తెల్లాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ లలిత సోమిరెడ్డి, రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, పటాన్చెరు వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అందరి గుండెల్లో ధైర్యాన్ని నింపిన చెరుకు రైతు గుర్తుతో మీ ముందుకు వస్తున్న- జహీరాబాద్, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గాల స్వతంత్ర అభ్యర్థి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్.



సదాశివపేటవాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా, సదాశివపేట పట్టణ స్థానిక కార్యాలయంలో కార్యకర్తల సమక్షంలో పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని నిర్వహించిన సమావేశంలో జహీరాబాద్, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గాల నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో జహీరాబాద్, మెదక్ పార్లమెంట్ ల లోని 14 నియోజకవర్గాలలో ప్రజలకు ధైర్యాన్ని నింపిన, భరోసా చెప్పిన చెరుకు రైతు గుర్తు ఈరోజు మళ్లీ జహీరాబాద్ మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలకు ధైర్యాన్ని ఇవ్వడానికి , రైతులకు భరోసా ఇవ్వడానికి, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి, హక్కుల కోసం పోరాడుతున్న వ్యక్తులకు వారి కలలను సాకారం చేయడానికి జహీరాబాద్ ,మెదక్ పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థిగా చెరుకు రైతు గుర్తుతో బరిలో ఉన్న న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ పటిష్టమైన నిర్ణయాలతో జహీరాబాద్, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గాల ప్రజలకు సంపూర్ణ న్యాయం చేస్తానని తెలియజేశారు. ఈ యొక్క సమావేశంలో శ్రీ నూతన గౌడ సంఘం యూత్ ప్రెసిడెంట్ ఎర్ర విగ్నేశ్వర్ గౌడ్, ప్రముఖ నాయకుడు లక్ష్మణ్, బీసీ సంఘం నాయకులు గోపాల్ నేత, ప్రశాంత్,కోవూరి శ్రీనివాస్ గౌడ్, సయ్యద్ మజార్ మరియు యువ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తూప్రాన్ పట్టణంలో సెల్ బే మొబైల్ షోరూం గ్రాండ్ ఓపెనింగ్




తూప్రాన్ – వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : తెలంగాణకు చెందిన అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మల్టీబ్రాండ్ రిటైల్ చైన్ సెల్‌బే, యజమాన్యం చేతుల మీదుగా ఈరోజు తూప్రాన్ పట్టణంలో తన కొత్త షోరూమ్‌ను ఘనంగా ప్రారంభించింది. తూప్రాన్ టౌన్‌లో ఇంత అద్భుతమైన సెల్‌బే షోరూమ్‌ను ప్రారంభించేందుకు ఇంత గొప్ప నిర్ణయం తీసుకున్నందుకు సెల్‌బే మేనేజ్‌మెంట్‌ను సర్వత్ర అభినందించారు. మీడియాతో మాట్లాడుతు తూప్రాన్ ప్రజలు సెల్‌బే షోరూమ్‌ను తూప్రాన్ లో కలిగి ఉండటం గొప్ప అవకాశం అని అన్నారు, ఇది మొబైల్ హ్యాండ్‌సెట్‌లు, ఉపకరణాలు, స్మార్ట్ వాచ్‌లు, స్మార్ట్ టీవీలు, ల్యాప్‌టాప్‌లు మరియు వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తుల యొక్క అన్ని అవసరాలను తీరుస్తుంది . తూప్రాన్ మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరూ సెల్‌బే షోరూమ్‌ని సందర్శించి వారికి ఇష్టమైన మొబైల్ హ్యాండ్‌సెట్ స్మార్ట్ టీవీ లేదా ల్యాప్‌టాప్‌ను కొనుగోలు చేయాలని మరియు ప్రారంభ ఆఫర్‌లను పొందాలని కోరారు. బ్రాండెడ్ నెక్ బ్రాండ్ కేవలం రూ. 99/– మొదటి మూడు వేలు కస్టమర్లకు, ఆండ్రాయిడ్ టీవీ ప్రారంభ ధర కేవలం రూ. 7999/–, కొన్ని ప్రత్యేక బ్రాండెడ్ టీవీ లతో సౌండ్ బార్ విత్ ఊపర్ ఉచితంగా లభిస్తుందన్నారు,మరియు కేవలం రూ. 5999/– కి ఆండ్రాయిడ్ హ్యాండ్‌సెట్ లభిస్తుందన్నారు మరియు ప్రతి ఒక్కరి డ్రీమ్ ఐఫోన్ నెలవారీ ఈఎంఐ లో కేవలం రూ. 2705/– కె పొందవచ్చు అన్నారు.ప్రతి స్మార్ట్ ఫోన్ కొనుగోలు పై ఒక ఖచ్చితమైన బహుమతి, అదే విధంగా రూ.15000/ పై స్మార్ట్ ఫోన్ కొనుగోలు పైన %=౦%.2499/– వర్క్ వర్క్ బ్రాండెడ్ ఇయర్ బర్డ్స్ ఫ్రీగా లభిస్తాయని చెప్పారు. సెల్‌బే సంస్థ వ్యవస్థాపకులు, మేనేజింగ్ డైరెక్టర్ సోమ నాగరాజు మాట్లాడుతూ, అత్యుత్తమ ఉత్పత్తులు మరియు సేవలను అందించడం ద్వారా తన గౌరవనీయమైన వినియోగదారులకు అత్యుత్తమ షాపింగ్ అనుభవాన్ని అందించడంలో సెల్‌బే ఎల్లప్పుడూ మొదటి స్థానంలో నిలుస్తుందని చెప్పారు. ఇది తన వినియోగదారులకు అమ్మకాల తర్వాత ఉత్తమ సేవలను కూడా అందిస్తుంది. అర్హతగల కస్టమర్లు మొబైల్ హ్యాండ్‌సెట్‌లు, టీవీలు, ల్యాప్‌టాప్‌లు మొదలైన వాటిని కొనుగోలు చేయడానికి ఫైనాన్స్ ఆప్షన్‌లను పొందవచ్చని ఆయన చెప్పారు. కంపెనీ తన సేవలను దక్షిణ భారతదేశంలోని అన్ని గ్రామాల ప్రజలకు అందించడమే లక్ష్యంగా పెట్టుకుందని, అందుకే 3 టైర్ నగరాల్లోకి లోకల్ సిటీ ,మున్సిపాలిటీలో ప్రవేశించడం ప్రారంభించిందని మరియు తూప్రాన్ అటువంటి చొరవలో ఒకటి సెల్‌బే తీసుకున్నది.,( ఎక్స్ అయోమి రియల్ మీ సాంసంగ్, ఒప్పో, , వన్ ప్లస్, పోకో , ఆపిల్ఎక్స్ ఏమి , రియల్ మీ, సాంసంగ్, , ఒప్పో వన్ వన్ ప్లస్ , ఆపిల్ మొదలైన అనేక మొబైల్ మరియు స్మార్ట్ టీవీ బ్రాండ్‌లకు సెల్‌బే %ా% వన్ స్టాప్ హబ్బు అని సోమ వివరించారు. సెల్ బే యజమాన్యం, సుహాస్ నల్లచెరు తన కస్టమర్‌లను చేరుకోవడంలో సెల్‌బే పాత్ర గురించి మరియు ఎప్పటికప్పుడు మెరుగైన రీతిలో సేవలను విస్తరించడం గురించి వివరించారు. ఈ ప్రక్రియలో భాగంగా, తూప్రాన్ పట్టణంలో సొగసైన వాతావరణంతో ప్రారంభించబడింది. సెల్‌బేలో మొబైల్ ఇన్సూరెన్స్ కూడా అందుబాటులో ఉందని, అన్ని ఉత్పత్తులు నిజాయితీ ధరలకే లభిస్తాయని గర్వంగా చెప్పారు. మొబైల్ హ్యాండ్‌సెట్‌లు, స్మార్ట్ టీవీలు, ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఉపకరణాలు మరియు అందుబాటులో ఉన్న ఉత్తమ ప్రారంభ ఆఫర్‌లను కొనుగోలు చేయడానికి వినియోగదారులందరూ కొత్త షోరూమ్‌ను సందర్శించాలని ఆయన అభ్యర్థించారు. సెల్‌బే ఎల్లప్పుడూ కస్టమర్ సర్వీస్ కు ప్రాధాన్యత ఇస్తుందని , అందుకే తమ స్టోర్‌ల పరిసరాల్లో ఉచిత హోమ్ డెలివరీ సౌకర్యం ఉందని చెప్పారు. సెల్‌బే మార్కెటింగ్ డైరెక్టర్ సుదీప్ నల్లచెరు మాట్లాడుతూ కస్టమర్ కొనుగోలు విధానం కొత్త పోకడలను అనుసరిస్తుందని వారికీ అనుగుణంగా తమ మార్కెటింగ్ స్ట్రాటజీ మలుచుకుంటున్నామని చెప్పారు. అందులో భాగంగా సోషల్ మీడియా, డిజిటల్ మార్కెటింగ్ పద్ధతులు అనుసరిస్తున్నామని చెప్పారు . కార్యక్రమం లో వివో జనరల్ మేనేజర్ శ్రీ అతీష్, భార్గవ్ , ఎక్సేమి ఏపీ టీఎస్ హెడ్ అన్వార్ ఫైనాన్స్ సంస్థ అధికారులు, సెల్ బే టీమ్ సభ్యులు, బ్రాండ్స్ అధికారులు,మీడియా పిఆర్ఓ గోపి , ప్రజా ప్రతినిధులు, తూప్రాన్ కస్టమర్‌లు గ్రాండ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో మెరిసిన బొల్లారం ఆదర్శ విద్యార్థులు




జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపాలిటీలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు మంగళవారం ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో మెరిశారు. మొత్తం 98 మంది పరీక్షలు రాయగ ఇందులో 43 మంది బాలురు 55 మంది బాలికలు ఉన్నారు. ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించారు. పదికి పది జీపీఏ సాధించిన మానస, షర్మిల అనే విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ బాలకృష్ణ ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

# అందరికీ అండగా నిలుస్తాం.

•



రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిఖమ్మం: కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని, ప్రజలందరికీ రఘురాం రెడ్డి అండగా నిలుస్తారని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం కవిరాజ్ నగర్ లో మహావిష్ణు బిల్డర్స్, కాంపాటి పిచ్చయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి తో కలిసి మంత్రి పొంగులేటి మాట్లాడారు. ఖమ్మం సీటును, రాష్ట్రంలోని అన్ని సీట్లను గెలిపించుకొని సోనియమ్మకు కానుకగా ఇద్దాం అన్నారు. ఇందుకోసం నాయకులు విశేష ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సంక్షేమం ప్రజా సంక్షేమం కోసం కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గెలిపించుకుందాం



## కూసుమంచి - సుదినం: కూసుమంచి రోడ్ షో లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,రెవెన్యూ మంత్రి పొంగులేటి

కూసుమంచి : ప్రజా సంక్షేమ పాలన కోసం కేంద్రం లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందాం అని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క , రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి భారీ విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం కూసుమంచి లో నిర్వహించిన రోడ్ షో లో ప్రసంగించారు. మత, ప్రాంత విద్వేషాలు రెచ్చగొట్టే బీజేపీని, ఆ పార్టీ తో అంటకాగుతున్న బీ ఆర్ ఎస్ కు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు. ఆరు గ్యారంటీ లలో ఐదు అమలవుతున్నాయని, ఎవరికీ ఇబ్బంది రానీయమని అన్నారు. ప్రతి పేద రైతుకి రైతుబంధుని వారి అకౌంట్లో పడేలా చేసింది కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలని పక్కాగా నెరవేరుస్తున్నామని, కేంద్రంలో పఅధికారంలోకి వచ్చాక ఆచరణలో చూపుతామన్నారు. పదేళ్లు పాలించిన కేసీఆర్ అంతా నిర్వీర్యం చేసి. ఇప్పు నోటికొచ్చినట్లు మాట్లాడాదుతున్నాడు అని విమర్శించారు. రాజ్యసభ ఎంపీ రేణుకా చౌదరి మాట్లాడుతూ..: ఖమ్మం అంటేనే కాంగ్రెస్ జిల్లా అని అన్నారు. బీ ఆర్ఎస్, బీ జేపీ లకు బుద్ధి చెప్పేలా మన ఫలితం ఉండాలని కోరారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి మాట్లాడుతూ..: అందరికీ అందుబాటులో ఉండి పాలన సాగిస్తా అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకురాలు మద్దినేనీ స్వర్ణకుమారీ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రఘురాం రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం

ఖమ్మం వాస్తవ తెలంగాణ : రఘురాం రెడ్డిని



రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందాం..

సీపీఎం పార్లమెంట్ నియోజకవర్గ పరిధి సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతమ కార్యకర్తలంతా శ్రమిస్తారని వెల్లడిహాజరైన ఉప ముఖ్యమంత్రి భట్టి, రాష్ట్ర మంత్రి పొంగులేటిఖమ్మం: ఖమ్మం లోక్ సభ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘు రాం రెడ్డికి రాష్ట్రంలోని అన్ని స్థానల్లోకెల్లా అత్యధిక మెజారిటీ రావడం ఖాయమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. నగరంలోని ఎస్ ఆర్ గార్డెన్స్ లో మంగళవారం నిర్వహించిన సీపీఎం పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశంలో మాట్లాడారు. రాజ్యాంగాన్ని రద్దు చేయాలని బీజేపీ కుట్ర పన్నుతోందని మండిపడ్డారు. లోకికవాదాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ కు మద్ధతు పలికినట్లు తెలిపారు. గెలిచాక రఘురాం రెడ్డి ప్రతి కామ్రేడ్ కుటుంబానికి అండగా నిలుస్తారని తమ్మినేని అభయమిచ్చారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.. మాట్లాడుతూ..ఇండియా కూటమి సమష్టి లక్ష్యం కోసం కలిసి ముందుకుపోతున్నట్లు తెలిపారు. సీపీఎం నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నాయకులంతా వేదికపై అభివాదం చేసి జోష్ నింపారు. ఈ కార్యక్రమాల్లో సీపీఎం రాష్ట్ర నాయకులు పో తినేని సుదర్శన్, రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు సంస్కారాలు నేర్పాలి.





సూర్యాపేట టౌన్,ఏప్రిల్ 30 (వాస్తవ తెలంగాణ న్యూస్) : విద్యార్థులకు బాల్యం నుంచే విద్యతో పాటు ఉత్తమ సంస్కారాలు,మానవతా విలువలు నేర్పించాలని ఆధ్యాత్మిక శిక్షణా తరగతుల కన్వీనర్లు నాగవెల్లి ప్రభాకర్,పర్వతం శ్రీధర్ లు కోరారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలోని భగవద్గీతా మందిరం లో మంగళవారం ఉదయం దేవాలయాలు, ధార్మిక సంస్థల ఐక్య వేదిక ఆధ్వర్యంలో బాలల ఆధ్యాత్మిక,వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతులను ప్రారంభించి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఉన్నత విద్యాప్రమాణాలు పెరుగుతున్నప్పటికి మరోవైపు మానవతా విలువలు లోపిస్తున్నాయని దానికి కారణం పాఠ్య పుస్తకాలలోనైతిక విద్యకు సముచిత స్థానం కల్పించక పోవడమేనని అన్నారు.మే నెల 10 వ, తేది వరకు జరిగే ఈ శిక్షణా తరగతులకు తల్లితండ్రులు తమ చిన్నారులను పంపించి తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో భగవద్గీతా మందిరం కార్యదర్శి మొరిశెట్టి రామ్మూర్తి, నాగవెల్లి దశరథ ,రాగి భాస్కరా చారి,పర్వతం సంధ్యారాణి ,గజ్జల వెంకట్ రెడ్డి,బైరు విజయ కృష్ణతో పాటు 50 మంది విద్యార్థులు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాలలో విధ్యాభారతి విద్యార్థుల ప్రభంజనం ..



సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 30 (వాస్తవ తెలంగాణ న్యూస్) : జిల్లా కేంద్రంలోని విధ్యాభారతి పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. ఫలితాల్లో గడ్డమిది వినయ్ 10 కి 10 పాయింట్లు సాధించగా ఉంగరాల వినయ్ 9.8 , గోళ్ళ నవ్య 9.7, కొడకండ్ల హర్షిత 9.7, బొల్లం.ధరణి కుమార్ 9.7, కతయత్ గౌతమ్ 9.5, పెద్దోళ్ళ ప్రణవి 9.5 , బయ్యా శివసాయి 9.5 , పరాల శివ 9.3, మట్టపల్లి మహేష్ 9.2, మంత్రి వేణుగోపాల్ 9.0 గా మొత్తం 25 మంది విద్యార్థులకు గాను 25 మంది పాస్ అయ్యారు అని పాఠశాల కరస్పాండెంట్ నంద్యాల నరేందర్ రెడ్డి తెలియజేశారు. ఇట్టి ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని,విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ మరియు ఉపాధ్యాయిని , ఉపాధ్యాయులు అభినందించారు.

# వ్యవసాయ కార్మికులను ప్రభుత్వాలు తక్షణమే ఆదుకోవాలి

పిండిప్రోలు. వ్యవసాయ కార్మికులను ప్రభుత్వాలు ఆదుకోవాలి. జీరో అకౌంట్ లో 15 లక్షల రూపాయలు తక్షణమే వేయాలి. ఏఐపీకేఎంఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు డిమాండ్.



కూసుమంచి - వాస్తవ తెలంగాణ : బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయిన ఇప్పటివరకు వ్యవసాయ కార్మికులకు ఎలాంటి ఉపాధి అవకాశాలు లేకుండా చేసిందని. ప్రతి ఒక్కరి జీరో అకౌంట్ లో 15 లక్షల రూపాయలు ఇస్తాను నల్ల డబ్బులు బయటకు తీసి వ్యవసాయ కార్మికులకు అందజేస్తానన్న నరేంద్ర మోడీ మాయమాటలతోటి 10 సంవత్సరాలు కాలయాపన చేసి ఇంతవరకు ఎకౌంట్లో డబ్బులు వేయని పరిస్థితి బిజెపి ప్రభుత్వానికి ఉందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద అనుబంధ అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఏఐపీకేఎంఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు అన్నారు. ఈరోజు అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం పాలేరు డివిజన్ కమిటీ ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ రాయల వెంకట్ నారాయణ భవన్ పిండిప్రోలు గ్రామంలో డివిజన్ అధ్యక్షుడు సోమనపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగినది. ఈ జనరల్ బాడీ లో తిమ్మిడి హనుమంతరావు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన. జెండాలు మారిన వ్యవసాయ కార్మికుల బ్రతుకులు మారడం లేదని అన్నారు. వ్యవసాయ కార్మికులకు 10 లక్షల ప్రమాద బీమా. ఉచితంగా లేబర్ ఇన్సూరెన్స్ లు . రెండు పడకల ఇండ్లు .అవకాశాలు కల్పించాలని అన్నారు. బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారాన్ని చేపడుతూ ఇంతవరకు కూడా నల్ల డబ్బులు వెలికి తీసిన పరిస్థితి లేదని. కరోనా సమయంలో ఎందరో వ్యవసాయ కూలీలు వలసలకు వెళ్లి మార్గమధ్యలో చనిపోయిన ఇంతవరకు వారి కుటుంబాలకు ఆర్థిక సాయం అందించటంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆయన అన్నారు. రాబోవు ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని నరాంతక నరేంద్ర మోడీని వ్యవసాయ కార్మికులు ఓడించాల్సిన బాధ్యత ఉందని. బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రవేశపెట్టిన రాజ్యాంగాన్ని రిజర్వేషన్లు ఎత్తివేస్తానన్న నరేంద్ర మోడీ. కేంద్ర హోం మంత్రి అమిత్ షా లకు బిజెపికి తగిన బుద్ధి చెప్పాలని దేశంలో వ్యవసాయ కార్మికులు కోట్లాదిమంది ఉన్నారని వారికి ఎలాంటి జీవన భృతి కల్పించని ప్రభుత్వాల ను గద్దె దింపాలని . ఇప్పటికైనా వ్యవసాయ కార్మికులకు న్యాయం చేయాలని తిమ్మిడి హనుమంతరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐపీకేఎంఎస్ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి రాయిండ్ల చిరంజీవి. చిర్రా బిక్షం. రాయబారపు యోహాన్. తోకల సీతారాములు. తండా అంజయ్య. బండారు నాగయ్య. దా మల్ల రామదాసు తదితరులు

# పది ఫలితాలలో ఆర్మూర్ శ్రీ చైతన్య విధ్యార్ధుల ప్రభంజనం -9మంది విద్యార్థులకు 10/10 జి పి ఎ, 79% విద్యార్థులకు ఏ గ్రేడ్ మార్కులు



ఆర్మూర్ ఏప్రిల్ 30, వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పది ఫలితాలలో విజయ ఢంకా మోగించారు అని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ముత్తు నందిపాటి పేర్కొన్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ నిన్న వెలువరించిన పది ఫలితాలలో శ్రీ చైతన్య పాఠశాలలో చదువుతున్న 09మంది విద్యార్థులు 10/10 జిపిఎ సాధించి జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచారు. 9.8 జి పి ఎ 7 గురు విద్యార్థులు సాధించగా,9.7 జి పి ఎ ను 4గురు విద్యార్థులు సాధించగా,9.5 జి పి ఎ ను 09 మంది విద్యార్థులు 9 మరియు ఆ పైన జి పి ఎ సాధించిన విద్యార్థులు 43 మంది అని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను, మరియు ఉపాధ్యాయులను అభినందించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ ముత్తు, ప్రైమరీ కో ఆర్డినేటర్ ప్రసన్న, ప్రీ ప్రైమరీ కో ఆర్డినేటర్ శ్రీ విద్య , డీన్ సంతోష్, సి ఇంఛార్జి రాకేష్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# పరీక్షలు జీవితంలో ఒక భాగం మాత్రమే, పరీక్షల ఫలితాలే మన జీవితం కాదు



–ఆర్మూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చేపూర్ ఎస్ కె. చిన్నారెడ్డి

ఆర్మూర్ ఏప్రిల్ 30 వాస్తవ తెలంగాణ న్యూస్: తెలంగాణలో పదవ తరగతి పరీక్షలు మంగళవారం విడుదలైన విషయం అందరికీ తెలిసిందే ఈ సందర్భంగా ఆర్మూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చేపూర్ ఎస్కే చిన్నారెడ్డి మాట్లాడుతూ పదోవ తరగతి పరీక్షలు తప్పిన విద్యార్థులు వారి తల్లిదండ్రులకు కీలక సూచన చేశారు. విద్యార్థులు తల్లిదండ్రులు ఒత్తిడికి గురి కావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు ఎలాంటి తీవ్ర నిర్ణయాలు తీసుకోవద్దని వారు కోరారు, పరీక్షలు జీవితంలో ఒక భాగం మాత్రమేనని పరీక్షల ఫలితాలే మన జీవితం కాదన్నారు. పరీక్షల్లో ఫెయిల్ అయిన జీవితంలో అద్భుతాలు చేసిన వారు ఎందరో ఉన్నారని వారి సందర్భంగా గుర్తు చేశారు. అలాగే మండలంలోని చేపూర్ గ్రామములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 21 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు వ్రయగా అందులో 20 మంది ఉత్తీర్ణత సాధించడం గొప్ప విషయమని ఈ విజయానికి దోహదపడ్డ పాఠశాల ఉపాధ్యాయుల బృందాన్ని. 9.0 జిపిఎ.ను సాధించిన చిన్నారి కనికరం అన్వితను ఆయన సందర్భంగా అభినందించారు

# ఎస్ ఎస్ సి పరీక్ష ఫలితాల్లో విజయ భేరి మోగించిన -కాంతి హై స్కూల్ విద్యార్థులు




ఆర్మూర్ ఏప్రిల్ 30 వాస్తవ తెలంగాణ న్యూస్ రాష్ట్ర ప్రభుత్వం వెలువడించిన ఎస్ఎస్సి పరీక్ష ఫలితాల్లో కాంతి హై స్కూల్ విద్యార్థులు విజయభేరి మోగించారు. గంజి మనస్విని మరియు మామిడి సుజల్ రెడ్డి 9.8 జిపిఏ సాధించగా, అందరు విద్యార్థులు మంచి జిపిఏ తో ఉత్తీర్ణులయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కాంతి గంగారెడ్డి మాట్లాడుతూ, ఈసారి ఫలితాలలో కూడా 100% ఉత్తీర్ణతను సాధించామని, గత పాతిక సంవత్సరాలుగా ఆర్మూర్ పట్టణంలో విద్యారంగంలో నాణ్యమైన సేవలను అందిస్తున్నామని, ఇకముందు కూడా ఈ నిరంతర కృషిని కొనసాగిస్తూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాట వేయడంలో తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వారికి సహాయ సహకారాలు అందించి ప్రోత్సహించిన తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు పూర్వ విద్యార్థులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు వారి సహాయ సహకారాలు ఇకముందు కూడా కొనసాగాలని కోరారు. వచ్చే విద్యా సంవత్సరంలో ఐఐటి,నీట్ తో పాటు కంప్యూటర్ కోడింగ్ మరియు రోబోటిక్స్ ద్వారా పిల్లలను 21వ శతాబ్దపు అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.

# ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్బంగా వ్యవసాయ మార్కెట్ కు సెలవు ప్రకటించాలని వ్యవసాయ మార్కెట్ సెక్రెటరీ కి విన్నతి పత్రం అందజేసిన సీఐటీయూ



సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 30( వాస్తవ తెలంగాణ న్యూస్) : మేడే వారోత్సవాలు సందర్భంగా సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ సెక్రెటరీ కి ఈ రోజు సీఐటీయూ ఆధ్వర్యంలో సెలవు ప్రకటించాలని వినతి పత్రాన్ని అందజేశారు... ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మికుల హక్కుల దినం సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కి సెలవు ప్రకటించక పోవడం అన్యాయమన్నారు... మొట్ట మొదటి సారిగా సెలవు ప్రకటించాలని కోరడం బాధ కరం అన్నారు...మే ఒకటి వ తేదీ న జరిగే మేడే ఉత్సవహాలలో హమాలిలు, దడ వాయిలు,స్వీపర్లు, చాట వాలా, సెక్రూటీ లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు ... ఈ కార్యక్రమంలో దాడవాయి సంఘం అధ్యక్షుడు ఏల్గురి శ్రీను, హమాలీ సంఘము అద్యక్షుడు లింఘనాయక్, చంద్రయ్య, శ్రీను, సత్త నాయక్, తదితరులు పాల్గొన్నారు..

# బి ఆర్ టి యు కు రాజీనామా చేసీకి ఈ టి యు లో చేరిన 200 మంది కి హమాలీ కార్మికులు



సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 30 (వాస్తవ తెలంగాణ న్యూస్) : సూర్యాపేట పట్టణం లోని సెంటర్ వేర్ హౌసింగ్ బోర్డు కు చెందిన 200 మంది హమాలి కార్మికులు టిఆర్ఎస్ అనుభంద కార్మిక విభాగం కు రాజీనామా చేసీ ఈ రోజు సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం రాంబాబు,కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, సొసైటీ అద్యక్షుడు సోమగాని బాల రాజు ల ఆధ్వర్యం లో చేరారు. ఈ సందర్బంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలనీ హమాలి హక్కులను ఐక్యం చేసీ సీఐటీయూ పోరాటం చేస్తున్నామని , కేంద్రం లో అధికారము లోకి వచ్చిన బిజేపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ గిడ్డంగి సంస్థలను కార్పోరేట్ కంపెనీలకు అమ్ముతూ ప్రైవేట్ వ్యక్తులకు లాభాలు తెచ్చే ప్రయత్నం చేస్తోందని ఆయన అన్నారు... దేశం లో కోట్లాది మంది హమాలీలు ఎగుమతి దిగుమతి చేస్తూ ప్రభుత్వానికి వ్యాపార సంస్థలకు కోట్లాది రూపాయల దాకా ఆదాయాన్ని అందించే సేవలు అందించే హమాలీలు కనీసం ఉండటానికి ఇల్లు, పిల్లల చదువులకు ఆదాయం కూడ లేకుండా అనారోగ్యంతో బాధపడుతున్న పరిస్థితులు ఉన్నాయన్నారు...

# సృజన విద్యార్థుల విజయ ప్రభంజనం



పదవ తరగతి పరిక్ష ఫలితాలలో సృజన పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచారు. తొమ్మిది మంది విద్యార్థులు 10/10 జిపిఎ సాధించారని పాఠశాల యాజమాన్యం శ్రీనివాస రావు, రవికుమార్ లు తెలిపారు. 10/10 సాధించిన విద్యార్థులు సాత్విక, అశ్విత్ రెడ్డి, వెంకటాదిత్య, రోహిత్ సాయి, విశాల్, లక్ష్య, శ్రీజ, యశ్విత, శ్రీహర్ష లు వున్నారు. ఐదుగురు విద్యార్థులు మానస, గణేష్, సాదియ, నిఖిల్, ముతహారాలు 9.8 సాధించారని తెలిపారు. పది మంది విద్యార్థులు 9.7 సాధించగా, పరిక్షకు హాజరైన 66 మంది విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించారు. 43 మంది విద్యార్థులు 9 జిపిఎకు పైగా సాధించారని పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఇంతటి అద్భుతమైన ఫలితాలను సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అధ్యాపకులకు పాఠి యాజమాన్యం శ్రీనివాస రావు, రవికుమార్ లు అభినందనలు తెలిపారు.

# పది ఫలితాలలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రభంజనం

- విద్యార్థులను అభినందించిన పాఠశాల ప్రిన్సిపల్ ప్రేమ నంద చారి



ఎల్బీనగర్ : ఏప్రిల్: 30 :వాస్తవ తెలంగాణ న్యూస్:తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో నాగోల్ అజయ్ నగర్ కాలనీలో కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు.ముగ్గురు విద్యార్థులు 9.8 జిపిఎ ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ప్రేమానంద చారి మాట్లాడుతూ, పిల్లలు కష్టపడిన విధానాన్ని వారికి తల్లిదండ్రులు అందించిన సహకారాన్ని అభినందించారు. అలాగే ఉపాధ్యాయులు కూడా ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ చూపించి వాళ్ళ ఘన విజయానికి చిహ్నంగా నిలిచారన్నారు.

# మర్రిపాడు మిక్సిడ్ కాలనీ లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ



మర్రిపాడు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):మండల కేంద్రం మర్రిపాడులో మంగళవారం టిడిపి జనసేన ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో ముప్పాళ్ల వెంకట చౌదరిగంగినేని శ్రీనివాసులు నాయుడు మాలపాటి వెంకటేశ్వర్లు నాయుడుజనసేన పార్టీ మండల అధ్యక్షురాలు ప్రమీల ఓరుగంటినాయబ్ రసూల్రాటకోండ రమేష్
ముప్పాళ్ల మురళిషేక్ జానీ కన్నెమరకల ప్రసాద్ తిరుపతి చెన్న కృష్ణ రెడ్డి తోడేటి నరేష్ పవన్ కళ్యాణ్ హుస్సేన్ తెలుగుదేశం నాయకులు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు

# ప్రతి కుటుంబానికి జగనన్న ఇచ్చిన ఆస్తి చదువే..... ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి :



మర్రిపాడు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):రాష్ట్రంలో ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అందించారని, అయితే జగనన్న ప్రతి కుటుంబానికి ఇచ్చిన అస్తి చదువేనని, ఆ చదువులో ప్రతి కుటుంబం భవిష్యత్తులో మరింత ఉన్నతస్థాయికి వెళ్లి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడిపిస్తారని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు.మంగళవారం బ్రాహ్మణపల్లిలోని మేకపాటి నివాసంలో బహుజనుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి కుటుంబంలో చిన్నారులు చదువుకునేందుకు వారి తల్లులను ప్రోత్సహిస్తూ అమ్మఒడిని అందించారని, అంతేకాక ప్రభుత్వ పాఠశాలలను నాడు నేడు ద్వారా అభివృద్ధి చేశారని, దీంతో మన రాష్ట్రంలో చదువుకునే వారి శాతం పెరిగిందని అన్నారు. గతంలో ఈ పరిస్థితి లేదని, తన తండ్రి మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి చదువుల కోసం ఎన్నో ఇబ్బందులు పడ్డారని, ఆయన బాగా చదువుకోవడంతో మా కుటుంబమంతా ఉన్నతికి చేరుకుందని, మండలంలో విద్యాభివృద్ధి కోసం కూడా కృషి చేశారని పేర్కొన్నారు. అదే విధంగా ప్రతి కుటుంబంలో ఒక్కరూ చదువుకుంటే కుటుంబం అభివృద్ధి చెందుతుందని జగనన్న భావించారని, అందుకోసం తన ఐదేళ్ల పాలనలో విద్యపైనే రూ. లక్ష కోట్లు ఖర్చు చేశారన్నారు. జగనన్న మెనిఫెస్టో ప్రజలందరికి నమ్మకం ఉందని, మళ్లీ ఆయన ప్రకటించిన మెనిఫెస్టోపై ప్రజలంతా నమ్మకం కలిగి ఉన్నారని, సంక్షేమం రెండింతలు తప్పక అవుతుందన్నారు. గతంలో మెనిఫెస్టోలో రుణమాఫీ చేయాలని చాలా మంది చెప్పిన సందర్భంలో కూడా నేను చేయలని హామిని ప్రజలకు ఇవ్వలేనని, చెప్పిన ప్రతి హామిని నెరవేర్చే బాధ్యత తీసుకుంటానని జగన్నన చెప్పారన్నారు. ఇలా గతంలో ఆయన ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు చేసి ప్రజల్లో మెనిఫెస్టోపై నమ్మకం తీసుకురావడంతోనే ఆయన పట్ల ప్రజలందరికి నమ్మకం ఏర్పడిందని అన్నారు. అంబేద్కర్ ఇండియా మిషన్ సభ్యులు నందా ఓబులేసు సైతం ప్రజలకు మంచి చేస్తారనే నమ్మకంతోనే మాకు మద్దతు తెలిపి మా వెంట నడిచేందుకు సిద్ధమయ్యారని వివరించారు.మెనిఫెస్టోలో జగనన్న 50 శాతం దళితులు ఉండి, దళితుల జనాభా 500కు పైగా ఉన్న వాటిని ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని, ఆయన హామి ఇస్తే తప్పక చేస్తారనే నమ్మకంతోనే నందా ఓబులేసు తదితరులు వైఎస్సార్సీపీ వెంట నడుస్తున్నారని పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో అభివృద్ధిలో భాగస్వాములు అయ్యేందుకు అంబేద్కర్ ఇండియా మిషన్ సభ్యులను కూడా భాగస్వాములను చేసుకోవాలని, రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు రూ.230 కోట్లు విలువ చేసే ఉదయగిరి ఇంజనీరింగ్ కళాశాలను దివంగత మంత్రి మా సోదరుడు గౌతమ్ రెడ్డి పేరున ప్రభుత్వానికి అంచచేయడం జరిగిందని, మా తండ్రి ఒకే మాట చెబుతారని, రాజకీయాల్లోకి వచ్చేది ప్రజా సేవ చేసేందుకేనని. ఆ విధంగా మేకపాటి కుటుంబం ముందుకు సాగుతుందని అన్నారు. గతంలో అందించిన సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ రానున్న రోజుల్లో చేయబోయే మంచిని చెబుతూ మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకునేలా ప్రజలందరిని కోరాలనిని ఆయన సూచించారు.

# బలహీన వర్గాల అభివృద్ధిని విస్మరించి వైసీపీ ఓటడిగే నైతిక హక్కు కోల్పోయింది...టీడీపీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి




నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని 9వ డివిజన్లోని కుసుమ హరిజనవాడ ప్రాంతంలో నేడు టీడీపీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి టీడీపీ జనసేన బీజేపీ కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు, పొంగూరు నారాయణ గార్లకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ 2019 ఎన్నికల ముందు పాదయాత్రలో సీఎం జగన్ మోహన్ రెడ్డి గారు ఇచ్చిన హామీలను విస్మరించబట్టే నేడు రాష్ట్రంలో వైసీపీ పరిస్థితి అధోగతిగా మారిందని అన్నారు. బలహీనవర్గాల అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలన్నీ నీటి మూటలయ్యాయని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ నిధులను ప్రక్కదారి పట్టించారని అన్నారు. మద్యనిషేధం చేసి బడుగుల జీవితాల్లో వెలుగులు నింపిన తర్వాతే ఓట్లు అడగతానని చెప్పిన జగన్ నాసిరకం మద్యం అప్పి అనేకమంది జీవితాల్లో నిప్పులు పోసారని అన్నారు. సబ్సిడీ రుణాలను బటన్ నొక్కి ఇచ్చిన దాఖలాలే లేవని, ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనారిటీ సబ్సిడీ రుణాలు అందాలంటే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం రావాలని అన్నారు. ప్రజలందరూ నెల్లూరు ఎంపీగా వీపీఆర్ గారిని, నెల్లూరు సిటీ ఎమ్మెల్యేగా నారాయణ గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలింగ్ పూర్తయ్యే వరకు ఎక్స్పెండిచర్ టీంలు అత్యంత జాగ్రత్తగా పనిచేయాలి.... ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగమ్...

నెల్లూరు, ఏప్రిల్ 30 :(వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):2024 సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎక్స్పెండిచర్ టీంలు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగమ్ అన్నారు. బుధవారం సాయంత్రం కమాండ్ కంట్రోలు సెంటర్లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్, కేంద్ర ఎన్నికల పరిశీలకులతో కలిసి ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగమ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలు పూర్తయ్యే వరకు అన్ని ఎన్ఫోర్స్మెంటు టీంలు నిరంతరం నిఘా పెట్టి పనిచేయాలన్నారు. వేసవి దృష్ట్యా ఆరోగ్యం కూడా చూసుకుంటూ విధులు నిర్వహించాలని సూచించారు. చట్టపరంగా చేసే ఖర్చులు అభ్యర్థుల ఖాతాలోకి వస్తాయని, చట్టవ్యతిరేకంగా నిర్వహిస్తున్న మద్యం,నగదు,వస్తు పంపిణీ సీజ్ చేసి అరి కట్టాలన్నారు. ఉచితాల పంపిణీ, యూపిఐ పేమెంట్స్, మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్పై ప్రత్యేక నిఘా పెట్టి అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. తొలుత జిల్లాలో జరగనున్న ఎన్నికలకు చేసిన ఏర్పాట్లను, జిల్లా భౌగోళిక పరిస్థితిని కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలకులకు వివరించారు. జిల్లాలో నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గంలో 7 అసెంబ్లీ నియోజకవర్గాలు, ఒకటిన్నర నియోజకవర్గం తిరుపతి పార్లమెంటు పరిధిలో ఉన్నాయని తెలిపారు. జిల్లాలో పురుష ఓటర్ల కంటే మహిళల ఓటర్లు ఎక్కువగా ఉన్నారని, నెల్లూరు రూరల్లో ఎక్కువగా ఓటర్లు ఉన్నారన్నారు. 1444 పోలింగ్ లోకేషన్లు, 2470 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గత ఎన్నికలలో 79శాతం పోలింగ్ నమోదు కాగా, ఈసారి 85శాతం పోలింగ్ శాతం పెంచడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు కనీస మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, టెంటు, తాగునీరు, క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. వృద్ధులు, వికలాంగుల కోసం ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంపులు, ప్రతి పోలింగ్ లోకేషన్కు ట్రై సైకిల్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎన్నికల పటిష్ట నిర్వాహణకు 16మంది నోడల్ అధికారులను నియమించామన్నారు. అధికారులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించామన్నారు.అంతకు ముందు కమాండ్ కంట్రోల్ సెంటర్ ను నీనా నిగమ్ పరిశీ లించారు.అక్కడ నుండి చేపడుతున్న కార్య కలాపాలను వివరించారు.ఇప్పటివరకు కంప్లయింట్ సెక్షన్కు 3040 ఫిర్యాదులు అందగా, 99.5శాతం 1950 కాల్ సెంటర్కు 710 ఫిర్యాదులు రాగా పరిష్కరించినట్లు చెప్పారు. సివిజల్ యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను సరాసరిన 37 నిమిషాల్లో పరిష్కరిస్తున్నట్లు వివరించారు. ఇప్పటివరకు 550 సివిజల్ ఫిర్యాదులు రాగా 97శాతం పరిష్కరించినట్లు చెప్పారు.

Publisher,Owner by:CHINTHALA RAMAKRISHNA,H.No.9-17/2A Mandal,: GUMMADIDLA Dist:SANGAREDDY,T.State 502313.
Editor:CHINTHALA RAMAKRISHNA,Printer :MALLIKARJUNANAGAR.D.No.465/1Mandal,:GUMMADIDLA Dist: SANGAREDDY, TS,.RNI NO:TELTEL/2022/81794.Phone :8499902850